బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి వాతావరణ బీమా సొమ్మును జమ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

బిటిపి భూసేకరణకు నిధులు

◆ తమది రైతు సంక్షేమ ప్రభుత్వం

◆ ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టండి

◆ రైతులను పట్టించుకోని తెలుగుదేశం

◆ రైతు దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి

రైతు దినోత్సవ బహిరంగ సభలో పాల్గొన్న ప్రజలు, రైతులు (ఇన్‌సెట్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి)

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

భైరవానితిప్ప ప్రాజెక్టుకు హంద్రీనీవా ద్వారా ఎత్తిపోతల పథకానికి భూసేకరణకు నిధులు మంజూరు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. 1400 ఎకరాల భూసేకరణకు అవసరమైన రూ.208 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం ఆయన అనంతపురం జిల్లాకు విచ్చేశారు. గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి ఉదయం వచ్చారు. అక్కడ సత్యసాయి జిల్లా వైసిపి నాయకులు, కలెక్టర్ అరుణ్‌బాబు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం హెలిక్యాప్టర్‌లో కళ్యాణదుర్గంకు చేరుకున్నారు. అక్కడ అనంతపురం జిల్లా వైసిపి ప్రజాప్రతినిధులు, నేతలు స్వాగతం పలికారు. అనంతరం మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు విచ్చేశారు. అక్కడ అగ్రిల్యాబ్ కేంద్రాలను ప్రారంభించారు. పక్కనే ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పంటలబీమా రైతు లబ్ధిదారులతో ముఖాముఖి అయ్యారు. అనంతరం వేదికపై వచ్చాక వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ గౌతమి ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రసంగించారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, రాయదుర్గం నియోజకవర్గాలకు సాగునీటిని అందించే భైరవాని తిప్ప ప్రాజెక్టుకు హంద్రీనీవా ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూసేకరణకు అవసరమైన రూ.208 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. కళ్యాణదుర్గంలో అంబేద్కర్ భవన్, నియోజకవర్గం పరిధిలో షాదీఖానా, లింగయత్, తదితర సామాజిక తరగతులకు కమ్యూనిటీ హాళ్లకు నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. రైతులకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉందని చెప్పారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలోనూ, అనంతపురం జిల్లాలోనూ ఒక్క కరువు మండలం లేదని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సగానికిపైగా మండలాలు కరువు మండలాలున్నాయన్నారు. ప్రకృతి సహకారంతో మంచి పంటలు ఈకాలంలో పండాయని చెప్పారు. అయినా తమ ప్రభుత్వ హయాంలోనే రైతులకు పంటలబీమా అధికంగా వచ్చిందన్నారు. గతంలో ఐదేళ్లలో రూ.3411 కోట్లే బీమా వస్తే ఈ నాలుగేళ్లలో రూ.7802 కోట్లు ఇచ్చామన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా పంటలకు గిట్టుబాటు ధర అందించేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రజలకు మంచిచేస్తే అడ్డుపడుతున్న విపక్షాల మాటలు నమ్మొద్దని సూచించారు. త్వరలో జరగబోయే కురుక్షేత్ర యుద్ధంలో ప్రజలకు మంచి చేసే ప్రభుత్వానికి మద్దతునివ్వాలని కోరారు. దుష్టచతుష్టయాలు మాయమాటలతో మీ ముందు కొస్తున్నాయని పేర్కొన్నారు. అటువంటి వారికి కాకుండా ప్రజలకు మంచిచేసే తమకు అండగా నిలువాలని కోరారు. అనంతరం సభావేదిక నుంచే రాష్ట్ర స్థాయిలో ఖరీఫ్ 2022 ఉచిత పంటల బీమా పరిహారాన్ని 10.20 లక్షల మందికి రూ.1117.21 కోట్లను బటన్ నొక్కి విడుదల చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 1,36,950 మంది అన్నదాతలకు రూ.212.94 కోట్ల మేర పంటల బీమా లబ్ధి చేకూరింది. రూ.63.96 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేసిన 52 డా॥వైఎస్ఆర్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్ భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, వై.శివరామిరెడ్డి, మంగమ్మ, ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వై.వెంకటరామి రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ సి.హరికిరణ్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ కె.శ్రీనివాసులు, జెసి కేతన్‌గార్గ్, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర రెడ్డి, గురునాథ రెడ్డితో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, రైతులు, పాల్గొన్నారు.

ఆదర్శ రైతులతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి : మంత్రి ఉషశ్రీ చరణ్

వైసిపి అధికారంలోకి వచ్చాక కులం, మతం, పార్టీ అన్న బేధం లేకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధిని పారదర్శకంగా అందిస్తున్నట్లు రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉషశ్రీచరణ్ తెలిపారు. రైతు దినోత్సవ బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ రైతును రాజుగా చేయడమే ముఖ్యమంత్రి జగనన్న ఆశయం అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం వెనకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతం అభివద్ధి కోసం భైరవాని తిప్ప ప్రాజెక్టుకు 1407 ఏకరాలను భూసేకరణ ద్వారా అందజేసిన రైతులను ఆదుకునేందుకు నిధులు విడుదల చేయాలని మంత్రి ముఖ్యమంత్రిని కోరారు. బీసీలు ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గంలో చాకలి, కుమ్మరి, లింగాయత్ తదితర బీసీ కులాల వారికి కమ్యూనిటీ హాల్, రెసిడెన్షియల్ స్కూల్, ఎస్సీలకు అంబేద్కర్ భవనం, మైనార్టీలకు ఈద్గా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ హామీలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రి కోరిన ప్రతి విజ్ఞాపనకు నిధులు మంజూరు చేస్తున్నామని ముఖ్యమంత్రి సభాముఖంగా హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి పర్యటనలో అపశృతి

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కణేకల్లు : కళ్యాణదుర్గంలో శనివారం నిర్వహించిన ముఖ్యమంత్రి పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. బహిరంగ సభలో పాల్గొనేందుకు వెళ్లిన ఓ వ్యక్తి తిరుగు ప్రయాణంలో ఇంటికొస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... జగన్మోహన్‌రెడ్డి బహిరంగసభకు కనేకల్ మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన అల్లావుద్దీన్ అలియాస్ సన్నప్పయ్య(45) శనివారం ఉదయం వెళ్లాడు. బహిరంగ సభ అనంతరం అదే గ్రామానికి చెందిన శర్మాస్‌తో కలిసి ద్విచక్రవాహనంలో బయల్దేరాడు. ఈ సమయంలో రాయదుర్గం నుంచి కళ్యాణ్ దుర్గంకు వెళు_న్న ప్రయివేటు బస్సు గుబనపల్లి క్రాస్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో అల్లావుద్దీన్ అక్కడికక్కడే మరణించాడు. మరో వ్యక్తి శర్మాస్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆయన్ను చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రైతులకు పంటనష్టపరిహారం మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

రైతుల అభ్యున్నతికి చేయూత

ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పంటనష్టపరిహారం పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతుల అభ్యున్నతి కోసం అన్ని విధాలా చేయూతనందిస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు పుట్టపర్తి మండల పరిధిలోని బీడుపల్లి అభయ ఆంజనేయస్వామి కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి పంటనష్టపరిహారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ పి.అరుణ్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేరుశనగ పంట పూర్తిగా వాతావరణం మీద ఆధారపడి ఉంటుందన్నారు. పంటలు నష్టపోతే వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు పంట బీమా వర్తిస్తుందని చెప్పారు. కంది, మొక్కజొన్న, చీనీ, టమోటా తదితర పంటలకు పుట్టపర్తి వ్యాప్తంగా రూ.16.81 కోట్ల బీమా అందిందన్నారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా రూ.157.35 కోట్ల పంటల బీమా వచ్చిందని చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. టిడిపి హయాంలో ఐదు సంవత్సరాలకు గాను రూ.4300 కోట్లు బీమాను మంజూరు చేస్తే జగన్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకే రూ.7,000 కోట్లను రైతులకు అందించిందని చెప్పారు. కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ముఖ్యమంత్రి పదిరకాల మార్పులను చేసి రైతులకు ఎంతో మేలు చేకూర్చారని చెప్పారు. వర్షాధారం ఆధారంగానే పంటల బీమా వర్తిస్తుందని చెప్పారు. అనంతరం పంట నష్టపరిహారం మెగాచెక్కును రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, అగ్రి అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ అవుటాల రమణారెడ్డి, ఎంపీపీ రమణారెడ్డి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు రవి చంద్రారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, రుషికేశవరెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్తలు సంపత్ కుమార్, కోఆప్షన్ సభ్యులు మాబూసాబ్ పాల్గొన్నారు.

బంగారు వర్ణంలో తాబేలు

ప్రజాశక్తి-మడకశిర

బంగారు రంగుతో ఉన్న తాబేలు

మండల పరిధిలోని కళ్లుమర్రి చెరువులో బంగారు రంగు గల తాబేలు లభ్యమయింది. శనివారం నాడు చెరువు నుంచి బయటకు వచ్చిన తాబేలును చూసిన గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. బంగారు రంగు గల తాబేలును చూడటానికి పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున చెరువుకు వద్దకు వచ్చారు. తరువాత అది చెరువులోకి వెళ్లిపోయింది. ఈ రంగు గల తాబేళ్లు ఈ పరిసర ప్రాంతాల్లో ఉండవని, ఎక్కడి నుంచి ఇది వచ్చి ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

రాజకీయ లబ్ధి కోసమే 'కామన్ సివిల్ కోడ్'

◆ దీనిని వ్యతిరేకిస్తూ వైసిపి, టిడిపి తీర్మానం చేయాలి ◆ రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పట్టు రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ధనాపురం వెంకట్రామిరెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2024 ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పోందాలనే ఉద్దేశంతో కామన్ సివిల్ కోడ్ చట్టాన్ని తెరపైకి తెచ్చిందని ప్రజా సంఘాల నాయకులు తెలియజేశారు. శనివారం పట్టణంలోని బాలాజీ మనోహర్ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉమర్ ఫారూఖ్‌ఖాన్ అధ్యక్షతన కామన్ సివిల్ కోడ్ చట్టాన్ని వ్యతిరేఖిస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలాజీ మనోహర్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, సిపిఐ వినోద్ కుమార్, చైతన్య గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తి, భారతీయ మూలాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన సాగిస్తోందన్నారు. దేశాన్ని కులం, మతం పేరుతో విచ్ఛిన్నం చేసి, భారత దేశాన్ని అస్థిరత్వంలోకి నెట్టే ఉమ్మడి పౌర సంస్కృతి కామన్ సివిల్ కోడ్ చట్టాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. కామన్ సివిల్ కోడ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపాలన్నారు. అన్ని పార్టీలూ ఈ చట్టంపై తమ అభిప్రాయం బయట పెట్టాలన్నారు. రాష్ట్రంలో వ్యతిరేకించి పార్లమెంట్‌లో దొంగచాటుగా దీనికి ఓటు వేసే విధాన్ని పార్టీలు విడనాడాలన్నారు. ఎన్నికల సమయంలో అభివద్ధి, నిత్యావసర ధరలపై ప్రజలు ప్రశ్నిస్తారని తెలిసి, ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికే బిజెపి ఇలాంటి చట్టాన్ని తెచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ కులాలు, మతాలు, వర్గాలు, వర్ణాలు, జాతులను పక్కన పెట్టి ఐకమత్యంతో దేశాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్ కుమార్, తలహాఖాన్, ఉబెదుల్లా హుస్సేన్, రవూఫ్, విశ్రాంత తహాశీల్దార్ దేవాదాస్, సిపిఐ నాయకులు ఇస్మాయిల్, ఆంజినేయులు, ఆనంద్, నాగార్జున, కాంగ్రెస్ నాయకులు అమానుల్లా, జమీల్, యునూస్ తదితరులు పాల్గొన్నారు.

బహువిధ పశువైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలో బహువిధ పశు వైద్యశాల ఆవరణంలో నిర్మాణం చేసిన నియోజకవర్గ స్థాయి పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శనివారం నాడు ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ శిల ఫలకాన్ని ఆవిష్కరించి, భవన సముదాయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అసుపత్రిలోని ప్రయోగశాలలో పశువుల వ్యాధులు నిర్ధారించేందుకు చేస్తున్న పరీక్షలు, ప్రయోగశాలలో ఉన్న పరికరాలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖధికారి డాక్టర్ ఎన్.శుభదాసు, హిందూపురం డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ పి.పెంచలయ్య, బహువిధ పశు వైద్య శాల ఉపసంచాలకులు డాక్టర్ పి.గిరిజా, అనంతపురం ప్రధాన ప్రయోగశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.రామచంద్ర, సహాయ సంచాలకులు డాక్టర్ పిబి.తిప్పేస్వామి, డివిజనల్ పశువైద్యుడు డాక్టర్ ఆర్.శివ శంకర్ నాయక్, వైద్యులు డాక్టర్ టి.రాజన్న పాల్గొన్నారు.

శిల ఫలకాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

సిఎం జగన్‌కు రైతులంటే లెక్కలేదు

మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి : 'సిఎం జగన్‌కు రైతులంటే లెక్కలేదు.. మహిళల గురించి పట్టించుకోరు.. నిరుద్యోగుల ఊసే లేకుండా పోయింది' అని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. వైసిపి హయాంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ క్రమంలో టిడిపి మినీ మేనిఫెస్టోను తీసుకొచ్చిందని తెలిపారు. రామగిరి మండల పరిధిలోని వెంకటాపురంలో తన నివాసంలో శనివారం ఆమె చెన్నేకొత్తపల్లి మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మహిళలు, యువత, రైతుల కోసం చంద్రబా బు ఆరు అద్భుతమైన పథకాలు రూపొందించారని, వాటిని అధికారంలోకి వచ్చిన తరువాత కచ్చితంగా అమలు చేస్తామన్నారు. మండల నాయకులంతా మేనిఫెస్టోను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. పార్టీ కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. సమావేశంలో క్లస్టర్, యూనిట్, సెక్షన్ ఇన్‌ఛార్జిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, మహిళలు, యువత, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ కమిటీలు, సాధికార కమిటీల నాయకులు పాల్గొన్నారు.

10న 'ఘర్ ఘర్ కా చంద్రబాబు'

మడకశిర : పట్టణంలోని యాదవ కల్యాణ మండపంలో ఈ నెల 10వ తేదీ నిర్వహించనున్న జిల్లా స్థాయి 'ఘర్ ఘర్ కా చంద్రబాబు హమారా' కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ముస్లిము మైనారిటీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి కోరారు. పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి హయాంలో చంద్రబాబు మైనారిటీల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. 50% సబ్సిడీతో రూ. 2 లక్షల వరకు రుణాలు, నూర్‌బాషా ఫెడరేషన్ ఏర్పాటు, పేద విద్యార్థులకు విదేశీ విద్య, ఇమామ్, మౌజన్లకు గౌరవేతనం పెంపు, దుల్హన్ పథకం ద్వారా రూ. 50వేలు, 300కు పైగా షాదీఖానాల నిర్మాణం, రంజాన్ తోఫా, యువతకు ఉపాధి అవకాశాలు, మసీదులు మరమ్మతులు, తదితర అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు భక్తర్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సుబ్బరాయుడు, ఫయాజ్, రహంతుల్లా, మల్లికార్జున, ఫక్రుద్దీన్, హనుమంతేగౌడ, ఐటిడిపి తాలూకా అధ్యక్షుడు కాంతరాజు, లోకేష్, మారెన్న, రవికుమార్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కొత్తచెరువు : రైతుల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేమని ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ అగ్రి ల్యాబ్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక అగ్రి ల్యాబ్‌ను నిర్మించారన్నారు. ఇందులో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహార మందులు అందుబాటులో ఉంటాయన్నారు. భూసార పరీక్షలు, పాడి పరిశ్రమకు సంబంధించిన సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడిఎ సుబ్బారావు, ఎడి స్వయంప్రభ, ఎఒ నటరాజు సతీష్‌బాబు, జిల్లా అగ్రి అడ్వైజర్ కమిటీ ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల అగ్రి అడ్వైజర్ కమిటీ ఛైర్మన్ ప్రమీల శ్యాంసుందర్ రెడి, మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపిపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, జడ్పిటిసి గంగాదేవి శంకర్, సర్పంచి రాధా నాగరాజు, వైసిపి, తదితరులు పాల్గొన్నారు

ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో సమావేశం

ప్రజాశక్తి-నల్లచెరువు

సిఎం జగన్ ఇచ్చేది గోరంత ప్రచారం కొండంత చేసుకుంటారని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి దుయ్యబట్టారు. మండల కేంద్రంలో శనివారం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ మండల రైతులకు వాతావరణ బీమా విడుదలలో మొండి చెయ్యి చూపించారని మండిపడ్డారు. వేరుశనగ పంట సాగు చేసిన రైతులు ఎకరానికి రూ. 25వేలు పెట్టుబడి పెట్టి నష్టపోగా ప్రభుత్వం నామమాత్రంగా వాతావరణ బీమా ఇచ్చిందన్నారు. వేరుశనగ పంటకు ఎకరాకు రూ. 25 వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకి రూ. 40 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట పెట్టిన ప్రతి రైతుకీ వాతావరణం బీమా వర్తింపజేయాలని లేనిపక్షంలో రైతులందరినీ సమీకరణ చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అలాగే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, మోటార్లకు స్మార్ట మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, రైతులకు అన్ని రకాల అప్పులు మాఫీ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు, మండల కార్యదర్శి వెంకటస్వామి, మండల కమిటీ మెంబర్ శ్రీరాములు, శంకర, బషీర్, అంజి, ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే సచివాలయాలు

ప్రజాశక్తి-మడకశిర రూరల్

ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే సిఎం జగన్ సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సచివాలయం హెల్త్ క్లినిక్ నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్లినిక్ శిలాఫలకాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం సచివా లయం, హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు నిర్మిస్తున్నారన్నారు. సచివాలయాల ద్వారా ప్రజల సమస్యలు అక్కడే పరిష్కారమవుతాయన్నారు. హెల్త్ క్లినిక్‌లో ఫ్యామిలీ డాక్టర్‌ను నియమించారని, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి సరోజమ్మ నరసింహమూర్తి, ఎంపిపి కవితా సత్యనారాయణ, సర్పంచి నర్సాగౌడ్, జయరాజు, తహాశీల్దార్, ఎంపిడిఒ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

పురం నుంచి పోటీకై పోస్టుకార్డు ఉద్యమం

హిందూపురం : హిందూపురం నుంచి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కుటుంబం నుంచి ఎవరైన పోటీ చేయాలని కోరుతూ వైసిపి నాయకులు వాల్మీకి నరేష్ ఆధ్వర్యంలో శనివారం నాడు పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడి నుంచి ప్రధాన తపాలా కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హిందూపురం నుంచి శాసన సభ ఎన్నికల్లో పోటీ చేయాలని కోరుతూ కార్డులు పోస్టు బాక్సులో వేశారు.



పోస్టుకార్డులు పంపుతున్న నరేష్

రైతుకు నిరాశ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఒకవైపు ప్రకృతి, మరోవైపు ప్రభుత్వం రెండు వైపుల రైతుకు నిరాశనే ఎదురవుతోంది. 2022 ఖరీఫ్‌లో అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది ఖరీఫ్ చూస్తే వర్షాభావ పరిస్థితులు వెన్నాడుతున్నాయి. గతేడాది పంటనష్టానికి సంబంధించి పంటల బీమాను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఇందులో రైతులందరికీ బీమా అందలేదు. జిల్లాలో 2.68 లక్షల మంది రైతులుంటే 1.30 లక్షల మందికి మాత్రమే బీమా అందింది. రూ.212.94 కోట్లు మాత్రమే వచ్చింది. దీనిపై విపక్షాలు పెద్దఎత్తున ఆందోళన చేపట్టాయి. రైతులందరికీ న్యాయం చేయాలని కోరుతూ ఆందోళనలు చేపడుతున్నారు. టిడిపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అధికార పలుకుబడి ఉన్న వారికి మాత్రం పంటనష్టం జరగకపోయినా పరిహారం జాబితాలో చేరిపోయాయి. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి రూ.13 లక్షల వరకూ పరిహారం వచ్చిందని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. దీనిపై ఇద్దరి మధ్య వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే పంటలబీమా మంజూరుకు బటన్ నొక్కే కార్యక్రమాన్ని సిఎం జగన్ శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమం సందర్భంగా రైతు సంఘాల నాయకులు తదితరులు అడ్డుకుంటామని చెప్పడంతో వారిని అరెస్టు చేశారు. అయితే ఈ సభలోనైనా బీమా అందని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఏమైనా ప్రకటిస్తారా అని ఆశగా ఎదురు చూశారు. కానీ ఇలాంటి ప్రకటనేది ముఖ్యమంత్రి నుంచి రాకపోవడం రైతులను తీరని నిరాశనే మిగిల్చింది. ఇక హంద్రీనీవాపై ఒక స్పష్టమైన ప్రకటన కూడా ముఖ్యమంత్రి నుంచి రాలేదు. బిటిపి ప్రాజెక్టుకు భూసేకరణ మాత్రమే నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. పనులు ఏమిటన్న విషయంపై స్పష్టతనివ్వలేదు. గతంలో2020లో వచ్చినప్పుడు కూడా ఇదే ప్రకటన వచ్చింది. కాని ఆచరణలో అమలు జరగలేదు. ఎన్నికలకు ముందు జరిగిన పర్యటనలోనైనా జిల్లాకు హామీలేమైనా ఇస్తారా అని ఆశగా ఎదురుచూస్తే నిరాశనే మిగిల్చింది. ఇక ప్రకృతి పరంగానూ రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. సీజన్ ప్రారంభమైనా పదును కావడం లేదు. మేఘాలు కమ్ముకుని వస్తున్నా... చినుకు జాడ కనిపించడం లేదు. జిల్లాలో సాధారణ సాగు తొమ్మిది లక్షల ఎకరాల వరకుంటే 50 వేల ఎకరాల్లోనే పంటల ఇప్పటి వరకు సాగులోకి వచ్చాయి. రైతులు అన్నింటినీ సిద్ధం చేసుకుని ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. మరో రెండు వారాలు ఇదే పరిస్థితి కొనసాగితే ఖరీఫ్ సాగు కష్టమయ్యే పరిస్థితులే నెలకొన్నాయి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఆందోళనకు

గురిచేస్తున్నాయి. ఇటు ప్రభుత్వం సహకారం తగినంత లేక, ప్రకృతి తోడ్పాటు అందక రెండు విధాలుగానూ రైతులు తీవ్రమైన నిరాశలోనున్నారు. గడిచిన మూడేళ్లుగా వర్షాలు కొంత వరకు పడటంతో రైతులు పూర్తి స్థాయిలోకాకున్నా కొంత మేరకు మెరుగైనా పరిస్థితులే ఉన్నాయి. ఈ సంవత్సరం ఇప్పటి వరు చూస్తే అనంతపురం జిల్లాలో 15 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఏడు మండలాల్లో సాధారణ వర్షపాతం కనిపిస్తోంది. సత్యసాయి జిల్లాలో ఇంచుమించు ఇదే వాతావరణం ఉంది. వర్షాలు సకాలంలో రాకపోవడంతో వ్యవసాయంపై ప్రతికూలత ఏర్పడనుంది. అందుకే విపక్షాలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. దీని కోసం ఆందోళన బాట పట్టాయి. అయితే ప్రభుత్వం నుంచి అటువంటి స్పందనేది కనిపించే అవకాశాలు కనిపించడం లేదు.

ఆలయ నిర్మాణానికి సుప్రియ విరాళం

బత్తలపల్లి : మండల పరిధిలోని గంటాపురం గ్రామం ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ ఆలయ నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ ధర్మవరం పట్టణంలోని స్వగృహంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ. 50 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు పోట్లమర్రి సర్పంచి అక్కిం దామోదర్, వైసిపి నాయకుడు సాంబశివుడు, మారెప్ప, తదితరులు ఉన్నారు.

ఆర్‌డిటి సిబిటిలకు చెక్కులు అందజేత

గాండ్లపెంట : స్థానిక ఆర్‌డిటి ఫీల్డ్ ఆఫీస్‌లో శనివారం గాండ్లపెంట, ఎన్‌పికుంట మండలాల సిబిటిలు, సిడిసి మెంబర్ల తో సమావేశం నిర్వహించినట్లు ఎటిఎం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ, ఎడ్యుకేషనల్ డైరెక్టర్ మురళీమోహన్ సిబిటిలకు గౌరవ వేతనం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించిన 32 ఆర్‌డిటి పాఠశాలల్లోని టీచర్లకు గౌరవ వేతనంగా ఒక్కొక్కరికి రూ. 36 వేల చొప్పున రూ. 11 లక్షలు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిటి సిఓలు లక్ష్మణ్, రామాంజులు, సిడిసి మెంబర్లు నారాయణ, రమణమ్మ, సిబిటిలు నవీన్, గనేనాయక్, విద్యావతి, తదితరు లు పాల్గొన్నారు.

మేనిఫెస్టోని ఇంటింటికీ చేరవేస్తాం

ధర్మవరం టౌన్ : టిడిపి మేనిఫెస్టోని ఇంటింటికీ చేరవేయడమే లక్ష్యమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య తెలిపారు. 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా శనివారం నాయకులు పట్టణంలోని 24వ వార్డులో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం తిరిగి గాడిలో పడాలన్నా, బిడ్డల భవిష్యత్తు బాగుండాలన్నా చంద్రబాబు అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఫణికుమార్, పురుషోత్తం గౌడ్, బాబు, నాగూర్ హుస్సేన్, బీరే శ్రీరాములు, తలారి చంద్రమోహన్, డిష్ లచ్చి, అత్తర్ రహీంబాషా, జెసిబి సూరి పాల్గొన్నారు.

కాలువ మరమ్మతులకు భూమిపూజ

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో కాలువ మరమ్మతు పనులకు శనివారం సర్పంచి మంగ్లీబాయి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. గ్రామంలో చిత్రావతి నది నుంచి బత్తలపల్లి చెరువుకు నీరు చేరవేసే కాలువ ఇటీవల పూర్తిగా దెబ్బతినడంతో దాని మరమ్మతును పంచాయతీ నిధులతో నిర్వహించనున్న తరుణంలో సర్పంచితో పాటు ఆమె కుమారుడు ప్రముఖ పారిశ్రామికవేత్త భాస్కర్ భూమిపూజ చేశారు. అంతకుమునుపు పెడపల్లి గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహానికి జడ్పిటిసి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, తిరుపాల్‌నాయక్, సతీష్‌రెడ్డి, కన్యాకుమారి, మురళీధర్‌రెడ్డి, శ్రీనివాస్ నాయక్, ఉప సర్పంచి శ్రీనివాసులు, ఎంపిటిసి రవీంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

చిలమత్తూరు : ఎంఎల్‌హెచ్‌పి ఆత్మహత్యాయత్నానికి కారకులైన రెండవ డాక్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ హర్ష మిత్రకు వినతి పత్రం అందజేశారు. విధులు సక్రమంగా నిర్వర్తించకుండా ఆట్లాడుతుండగా వీడియో తీసిందన్న నింద వేసి ఎంఎల్‌హెచ్‌పిని వేధించడం దారుణమన్నారు. ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రమణ, చిన్నా, ప్రవీణ్, అగ్గి శ్రీనివాసులు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలకు సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

విజయవాడలో ధర్మవరం పట్టణానికి చెందిన పట్టుచీరల వ్యాపారులపై దాడికి పాల్పడిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి నామాల నాగార్జున, చేనేత కార్మిసంఘం పోలా రామాంజనేయులు, జంగాల పల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారులపై విజయవాడలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. గిట్టుబాటు ధరలు లేక చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతున్న నేపథ్యంలో ఇలాంటి దాడుల వల్ల చేనేత పరిశ్రమంలో జీవించే వారి ఆత్మగౌరవం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, డిజిపి ఉమ్మడి జిల్లా పట్టు వ్యాపారుల సంఘం, హ్యాండ్లూమ్ కమిషనర్ పరిశ్రమల సెక్రటరీ, కార్మిక సంఘాలతో రాష్ట్రంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. సమావేశంలో బాషా, హరి, ఆదినారాయణ పాల్గొన్నారు.

విద్యతో పాటు ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో యాజమాన్యం, ప్రిన్సిపాల్

విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యమని శ్రీసాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చాంద్ బాషా తెలిపారు. పట్టణంలోని యాదవ వీధిలో ఉన్న శ్రీసాయి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు భారీ స్పందన లభించింది. మేళాకు 560 మంది విద్యార్థులు హాజరవగా 204 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్టు కరస్పాండెంట్ చాంద్ బాషా, ప్రిన్సిపల్ ఫణికుమార్ తెలిపారు. జాబ్‌మేళాలో పలు కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ సుబ్బారావు, ఎన్ఎం ముకుర్రం, పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున, సాయికృప జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ధనుంజయ, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన

ప్రజాశక్తి-బత్తలపల్లి

జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శనివారం మండల పరిధిలోని గరిశనపల్లి పంచాయతీ లోని జలాలపురం, నెత్తివారంపల్లి, గరిశనపల్లి గ్రామాల్లో పర్యటించి టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందన్నారు. పంట నష్టపోయిన రైతు లను ఆదుకోవడంలో జగన్ సర్కార్ ఘోరంగా విఫలమైందని, ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్న మైందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి సురేంద్రనాయుడు, చల్ల శ్రీనివాసులు, సర్పంచి ప్రభాకర్‌రెడ్డి, మం డల ప్రధాన కార్యదర్శి రవి, పురుషోత్తంరెడ్డి, చిదంబరరెడ్డి, కృష్ణారెడ్డి, చిట్రా నాగభూషణ, తాళ్లూరు సతీష్‌నా యుడు, మోహన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగశేషు, రామాంజి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందాం

ధర్మవరంటౌన్ : విజయవాడ ఘటనపై ధర్మవరంలోని శిల్క్ హౌస్ యజమానులు శనివారం స్థానిక నేసేపేటలోని శమీనారాయణస్వామి దేవాలయంలో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించారు. ఇకపై అందరం కలిసికట్టుగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. అలాగే వస్త్ర వ్యాపారులపై దాడికి నిరసనగా సోమవారం నుంచి వారం రోజుల పాటు ధర్మవరంలో వస్త్ర దుకాణాలు బంద్ చేయాలని నిర్ణయించారు.

కేరళ వాసికి అంత్యక్రియలు

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కేరళవాసికి శనివారం కిద్మత్-ఏ-కల్కి సంస్థ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కేరళకు చెందిన మురళీధరన్(54) చికిత్స కోసం గత నెలలో పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చారు. అతని ఆరోగ్య పరిస్థితి సరిగా లేక శనివారం ఉదయం మృతి చెందాడు. అతడి బంధువులకు మృతదేహాన్ని స్వగ్రామం తీసుకెళ్లే స్తోమత లేని కారణంగా ఈ విషయాన్ని సంస్థ సభ్యులకు తెలుపడంతో పుట్టపర్తికి చెందిన షాకీర్, చాంద్, సాయి, మాతంగి, అలీ వైకుంఠ రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లి స్థానిక కర్నాటక నాగేపల్లి వద్ద ఉన్న దహన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

పలువురికి 'పల్లె' పరామర్శ

కొత్తచెరువు : కొత్తచెరువులో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి కుటుంబాలను శనివారం మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న స్థానిక బిసి కాలనీకి చెందిన మహబూబ్ బాషా కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే హోటల్ రవి భార్య, డ్రైవర్ నబిరసూల్, చాకలి శ్రీనివాసులు, గౌతమి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున అందజేసి, అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కమ్మపాల్యానికి చెందిన టిడిపి నాయకులు జయప్రకాష్, మాజీ సర్పంచి హరినాథ్ చౌదరి, రిటైర్డ్ హెచ్ఎం రామకృష్ణప్ప, చెన్నారెడ్డి సతీమణి సరస్వతి ఇళ్ల వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్.శ్రీనివాసులు, సామకోటి ఆదినారాయణ, రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు, వెంకటరమణ, తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ మంత్రి పల్లె

ఓటింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

కదిరి అర్బన్ : పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు సమీపంలో ఉన్న సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులకు శనివారం ఎన్నికల ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు హెచ్ఎం మెరిసి తెలిపారు. ఈ సందర్భంగా 5,6,7 తరగతుల విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించి వారికి ఇష్టమైన విద్యార్థులను అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఆర్థిక సలహాదారుగా ఎన్నుకోవాలన్నారు. అలాగే హోం శాఖ విధులు, ఎన్నికల విధానాన్ని విద్యార్థులకు తెలి పేందుకు ఓటింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ సేవలో పాలెం సుధాకర్

కదిరి అర్బన్ : సమాజసేవలో పాలెం సుధాకర్ తన వంతు పాత్ర పోషిస్తూ పలువురి

మన్ననలు పొందుతున్నారు. అందులో భాగంగా పేద విద్యార్థులకు ఉచిత/రాయితీ బస్సు పాసు ఖర్చులను భరిస్తున్నారు. కదిరి బస్టాండ్‌లో రూ. 80వేలు వెచ్చించి ఆర్‌ఒ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించారు. కదిరి నియోజకవర్గంలోని 300 మంది దివ్యాంగుల కోసం రూ. 30 వేలు చెల్లించి ఉచిత బస్సు పాసులు ఇప్పించారు. 2023-24 విద్యా సంవత్సరంలో నియోజకవర్గంలో కె.జి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న పేద విద్యార్థులకు ఉచిత, 3 నెలల రాయితీ బస్సు పాసుల కోసం ఆర్టీసీకి రూ. 3 లక్షల చెల్లించాడు. పాలెం సుధాకర్ సేవగుణాన్ని కదిరి డిపో అసిస్టెంట్ మేనేజర్ హరిమోహన్, కంట్రోలర్ ఉత్తన్న, సిబ్బంది అభినందించారు.

అంగన్వాడీలకు న్యాయం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-పెనుకొండ

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ఎన్నికల సమయంలో సిఎం జగన్ అంగన్‌వాడీలకు చేసిన వాగ్దానాలను తక్షణమే నెరవేర్చి న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేతనాల పెంపు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు, 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్‌గా మార్పు, వర్కర్‌తో సమానంగా హెల్పర్లకు వేతనాలు, వర్కర్లకి పదోన్నతులు, సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, తదితర డిమాండ్లతో ఈ నెల 10, 11 తేదీల్లో 36 గంటల పాటు కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బావమ్మ, మాబున్నిసా, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, నాయకులు గంగాధర్, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మాతా శిశు సంరక్షణ, అనీమియా, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు. స్థానిక పిహెచ్‌సి పరిధిలోని కప్పల బండ గ్రామంలో శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, మాతా శిశు సంరక్షణలో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు అందించే సేవలు, టీకా గురించి విచారించారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని, వ్యాయా మం చేయడం వల్ల శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ప్రతి ఫ్రైడేని డ్రై డేగా పాటించాలని, పోషకాహారం తీసుకోవాలన్నారు. ఆయన వెంట సర్పంచి చిన్న పెద్దన్న, వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సబ్ యూనిట్ ఆఫీసర్ రమణయ్య, ఆరోగ్య కార్యకర్త ప్రమీల, ఆశా కార్యకర్త జ్యోతి, అంగన్‌వాడీ ఆయా సుబ్బమ్మ ఉన్నారు.

అప్పు అడిగితే దాడి చేస్తారా : పరిటాల సునీత

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టుచీరల బకాయిలను అడిగితే కిరాతకంగా దాడులు చేస్తారా అని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆమె శనివారం దాడికి గురైన వ్యాపారులు గిర్రాజు శశి, కోటం ఆనంద్ ఇళ్ల వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన విషయాన్ని వ్యాపారులను అడిగి తెలుసుకుని, టిడిపి అధినేత చంద్రబాబుతో గిర్రాజు శశి చేత ఫోన్‌లో మాట్లాడించారు. అనంతరం సునీత మాట్లాడుతూ వ్యాపారులపై దాడి దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ ఘటనపై వెంటనే డిజిపి స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో టిడిపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఆమె వెంట నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, చింతలపల్లి మహేశ్‌చౌదరి, చింతపులుసు పెద్దన్న, పురుషోత్తంగౌడ్, పరిశే సుధాకర్, బీబీ, మారుతీస్వామి, చిగిచెర్ల రాఘవరెడ్డి, కేశగాళ్ల శీన, కొత్తపేట ఆది, మాదన మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

కదిరిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బత్తల

కదిరి అర్బన్ : వైఎస్ఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవలందిస్తున్న సిఎం జగన్‌కు అండగా ఉందామని వైసిపి సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్, సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా హరిప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కోశారు. అలాగే వైఎస్ఆర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లోకేశ్వర్ రెడ్డి, దశరథ, ఆదినారాయణ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లచెరువు : వైసిపి నాయకులు స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి పంచరత్నమ్మ, రాజప్ప, భట్టి హైదర్‌వలి, నాచు నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల : వైసిపి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ నాగేంద్ర, సింగిల్‌విండో అధ్యక్షులు మోతిరామునాయక్, వైస్ సర్పంచి రవి, శ్రీనివాస్, నాగేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొద్దం : వైసిపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక పెనుగొండ ప్రధాన రహదారిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహా నికి పూలమాలలు వేశారు.



మడకశిరలో వైఎస్ జయంతి సభలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

అనంతరం జడ్పిటిసి పద్మావతి కేకు కోశారు. కార్యక్రమంలో నాయకులు అక్కులప్ప, సి.నారాయణరెడ్డి, తురకలాపట్నం సర్పంచి నరేంద్ర రెడ్డి, మదర్ టెక్నో పాఠశాల కరస్పాండెంట్ ఎన్.ధనుంజయరెడ్డి, బి.జయరామిరెడ్డి, శ్రీనివాసులు, ఈశ్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఎంపిపి చంద్రశేఖర్, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి.నారాయణ రెడ్డి, సర్పంచి రూపా, నాయకులు వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ముదిగుబ్బ : వైసిపి మండల ఇన్‌ఛార్జి ఇందుకూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్సు షెల్టర్‌లో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ ఎం.భాస్కర్, లోకేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, జయ మ్మ, లక్ష్మీదేవి, రాళ్లపల్లి ఫకృద్దీన్, శ్రావణ్, సుదర్శన్, చాంద్‌బాషా పాల్గొన్నారు

మడకశిర : పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని అమరాపురం రోడ్డులో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపిపి కవితా సత్యనారాయణ, జడ్పిటిసి సరోజమ్మమూర్తి, జయరాజు, బొజ్జప్ప, జిల్లెడ గుంట మంజునాథ్, మండల ఉపాధ్యక్షుడు హరేసముద్రంమూర్తి, రాజేష్ పాల్గొన్నారు.

పెనుకొండ: స్థానిక మడకశిర రోడ్డులోని వైఎస్ఆర్ సర్కిల్‌లో వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే శంకరనా రాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ ఫరూక్, వైస్ ఛైర్మన్ సునీల్, జడ్పిటిసి శ్రీరాములు, ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ నరసిం హా, కౌన్సిలర్లు బోయ బాబు, శ్రీరాములు, గని, శేషాద్రి, యాసిన్, సద్దాం, మారుతి, చెన్నకేశవ, నారాయణ స్వామి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్‌టిఎఫ్ పెనుకొండ డివిజన్ ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాడిశెట్టి శ్రీనివాసులు, డివిజన్ నాయకులు ఎంవి కృష్ణారెడ్డి, నాగశేఖర్, ఎన్.శ్రీనివాసులు, కిష్టప్ప, సాయినాథరెడ్డి, సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని వైఎస్ విగ్రహానికి వైసిపి నాయకులు, రాష్ట్ర బ్రాహ్మణ అధ్యయన కమిటీ మెంబర్ సుదర్శనశర్మ పూలమాల వేసి నివాళులర్పించారు.

గాండ్లపెంట : వైసిపి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి టి.జగన్మోహన్, భాస్కర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎస్.ఫయాజ్ అలీ, సర్పంచి సుధాకర్, ఎంపిటిసి నూర్జహాన్, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు

బత్తలపల్లి : ఎంపిపి త్రివేణి, జడ్పిటిసి కోటి సుధ, వైసిపి మండల కన్వీనర్ బయపరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే తంబాపురంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు సమర్పించారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి సానే జయచంద్ర రెడ్డి, ఉప సర్పంచి కోటి గోపీనాథ్, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడి కాశప్ప, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, రైతు విభాగం కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, యోగానందచారి, బండి నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో కేకు కోస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

ధర్మవరం టౌన్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. పట్టణంలోని పిఆర్‌టి సర్కిల్‌లో శనివారం వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వార్డు సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రొద్దం : వైఎస్ఆర్ జయంతి పురస్కరించుకొని మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో వైసిపి నాయకులు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచి అధ్యక్షతన గ్రామస్థులు వెంకటరంగారెడ్డి, నరసింహారెడ్డి సమక్షంలో ఎంపియుపి పాఠశాలలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులఅర్పించారు. అనంతరం విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జయపాల్ రెడ్డి, యల్లప్ప, రఘు, మిలిటరీ చంద్రశేఖర్‌రెడ్డి, మెకానిక్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి విగ్రహానికి పూలమాల వేసి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ జయరాజు, ఎంపిపి కవిత సత్యనారాయణ, జడ్పిటిసి సరోజమ్మ నరసింహమూర్తి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

లేపాక్షి : స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉన్న వైఎస్ఆర్ జన్మదిన వేడుకలను మండల వైసిపి కన్వీనర్ నారాయణస్వామి ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కోశారు. కార్యక్ర మంలో సర్పంచి ఆదినారాయణ, జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, అంజనారెడ్డి, లీలావతి, మంజునాథ్, ప్రభాకర్‌గౌడ్, తిప్పన్న, శంకరప్ప, రమేష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

గుడిబండ : స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులు, ప్రజల కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిగి : వైసిపి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ కూడలిలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు ప్రభాకర్, జడ్పిటిసి శ్రీరాములు, సర్పంచులు మంజునాథ్‌రెడ్డి, దిలీప్, నాయకులు శివశంకర్, గోవిందప్ప, నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : వ్యవసాయాన్ని పండుగ చేసిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్ కొనియాడారు. నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అలర్పించి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. వైసిపి సమన్వయకర్త దీపిక వేణురెడ్డి వర్గం నాయకులు పరిగి బస్టాండ్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు.అలాగే అన్నదానం చేసి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, నక్కలపల్లి శ్రీరామరెడ్డి, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ నాగమణి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ వర్గమైన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ ఆధ్వర్యంలో పరిగి బస్టాండ్‌లో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కొండూరు వేణుగోపాల్ రెడ్డి, జడ్పీటీసి నాగభూషణం, వైస్ ఛైర్మన్ జబివుల్లా, కౌన్సిలర్లు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు లోకేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరంలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైసిపి శ్రేణులు

కొత్తచెరువు : వైసిపి మండల కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డప్పరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, వాల్మీకి శంకర్, నాగరాజు, భాస్కర్, వెంకటరాముడు, పాపన్న, రఘునాథరెడ్డి, సోమశేఖర్, షాజహాన్, మటన్ శంకర పాల్గొన్నారు.

సోమందేపల్లిలో వేర్వేరుగా..

సోమందేపల్లి : మండలంలో వైఎస్ఆర్ జయంతి, రైతు దినోత్సవాలను రెండు వర్గాలు వేర్వేరుగా నిర్వహిం చాయి. మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, జడ్పిటిసి డిసి అశోక్ ఆధ్వర్యంలో ఓ వర్గం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా వైఎస్ఆర్ సర్కిల్ చేరుకుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక వైస్ ఎంపిపి వెంకట నారాయణరెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచి గంగాదేవి నరసింహమూర్తి, నాగభూషణరెడ్డి, నాగినేని చెరువు సర్పంచి అంజి నాయక్, ఎల్లారెడ్డి, అశ్వర్థమ్మ ఆధ్వర్యంలోని మరో వర్గం స్థానిక పెద్దమ్మ గుడి సర్కిల్ నుంచి ర్యాలీగా వైఎస్ఆర్ సర్కిల్ చేరుకుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కోశారు.

పురంలో కేక్ కట్ చేస్తున్న నవీన్‌నిశ్చల్, తదితరులు

చిలమత్తూరులో వేర్వేరుగా..

చిలమత్తూరు : చిలమత్తూరులో వైసిపి నాయకులు వేర్వేరుగా వైఎస్ఆర్ జయంతి సభలు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇక్బాల్‌కు వర్గమైన జడ్పిటిసి అనూష, నాగరాజు, మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, ఎంపిటిసి జగన్ మోహన్‌రెడ్డి వర్గీయులు ఉదయం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. అలాగే దీపికారెడ్డి వర్గమైన ఎంపిపి పురుషోత్తమరెడ్డి, తదితరులు కేక్ కట్ చేసి అన్నదానం చేపట్టారు.

ఓబుళదేవరచెరువు : వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో వైఎస్ విగ్రహాన్ని ప్రారంభించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కోశారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రాజు నాయుడు, ఎంపిపి పర్వీన్‌బాను, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువులో కేకు కోస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి